ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 266, పేజీలు : 8+4 వెల : 6.50

డిఎవి స్కూలు వారంలో రీ ఓపెన్!
ఫిబ్రవరిలో డిగ్రీ, పిజి మొదటి సెమిస్టర్ పరీక్షలు
6లో

# ఎమ్మెల్యేలపై డబ్బు వల!

### మునుగోడు ఎన్నికల వేళ.. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కుట్ర?

మొయినాబాద్ ఫాంహౌస్‌పై పోలీసుల మెరుపు దాడి

నందకుమార్, సింహయాజులు, రామచంద్ర భారతి అరెస్టు

రూ.15 కోట్ల నగదు జప్తు

పట్టుబడిన ముగ్గురూ బిజెపి వారేనంటున్న టిఆర్ఎస్ నేతలు

పార్టీ ఫిరాయిస్తే పదవులు, డబ్బు, కాంట్రాక్టులిస్తామంటూ ప్రలోభపెట్టారని ఆరోపణలు

వివరాలు వెల్లడించిన సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర


బుధవారం మొయినాబాద్ ఫాంహౌస్‌లో పట్టుబడిన ముగ్గురు నేతలను ప్రశ్నిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో అధికార టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నిన ఘటన వెలుగు చూసింది. మరో వారం రోజుల్లో మునుగోడు ఎన్నికలు జరగనున్న సమయంలో చోటు చేసుకున్న ఈ పరిణామం రాష్ట్రంలో రాజకీయంగా పెను దుమారం రేపే అవకాశాలు వున్నాయి. అధికార పార్టీ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేం దుకు వంద కోట్ల రూపాయల డీల్ జరిగిందని తెలుస్తోంది. ఒక్కో ఎంఎల్ఎకు 25 కోట్ల రూపాయల నగదు ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన కొందరు ప్రయత్నించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో శివార్లలోని మొయినాబాద్‌లో గల అజీజ్‌నగర్ వద్ద వున్న పీవీఆర్ ఫాం హౌస్‌పై సైబరాబాద్ పోలీసులు బుధవారం రాత్రి మెరుపు దాడి నిర్వహించగా లెక్కలోలేని 15కోట్ల రూపాయల నగదు లభ్యమవగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు ఒక ప్రధాన పార్టీ ప్రయత్నిస్తుందని అధికార టిఆర్ఎస్ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందగోపాల్ పోలీసులకు పది కోట్ల రూపాయల నగదుతో దొరికి పోయారు. టిఆర్ఎస్ ఎంఎల్ఎలు రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, బీరం ≫2


బుధవారం న్యూఢిల్లీలో ఖర్గేకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాహుల్. చిత్రంలో సోనియా తదితరులు

## కాంగ్రెస్ సారథి ఇక ఖర్గే

సోనియా నుంచి బాధ్యతల స్వీకరణ

ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్రలు సాగనివ్వబోమన్న ఖర్గే

47 మందితో పార్టీ స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడుగా మల్లిఖార్జున్ ఖర్గే బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ అధ్యక్షురాలుగా వ్యవహరించిన సోనియా గాంధీనుంచి ఆయన లాంఛనంగా బాధ్యతలుస్వీకరించారు. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలోజరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్లు, పార్టీ ముఖ్యులు బాధ్యుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగ ఆకాంగ్రెస్ ఎన్నికల అధికారి మధుసూధన్‌మిస్త్రీ ఖర్గే ఎన్నికైనట్లుగా ధృవీకరణ పత్రం కూడా ఆయనకు అందచేసారు. 24 ఏళ్లతర్వాత గాంధీ కుటుంబేతర నేత పార్టీ అధ్యక్షపగ్గాలుచేపట్టారు. ఆయనపై పోటీ చేసి ఓటమి పాలయిన తిరువనంతపురం ఎంపి శశిథరూర్‌కూడా ఖర్గేకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ క్షణాలు ఎంతో ఉద్విఘ్నభరితమైనవని పార్టీలోని అన్ని వర్గాలకు ఎంతో రుణపడి ఉన్నాని అన్నారు. ఒక కార్మికుడి కుమారుడు సాధారణ పార్టీ కార్యకర్తగాపనిచేసిన తాను ఇపుడు పార్టీకి అధ్యక్షుడిగా బాధ్యతలుచేపట్టానని ఖర్గే పేర్కొన్నారు. ఇది ఎంతో ≫2

## సిఎం కెసిఆర్‌తో ఎమ్మెల్యేల భేటీ

మొయినాబాద్ ఘటనపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్26:** మొయినాబాద్ ఫాంహౌజ్ ఘటనపై టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రగతి భవన్‌లో చర్చించారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో పాటు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావు, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిని పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహించేందుకు ఢిల్లీకి చెందిన వ్యక్తులు ప్రయత్నించిన ఘటనపై సిఎం కెసిఆర్ ఆరా తీశారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి అజీజ్ నగర్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో ఎమ్మెల్యేలతో బేరసారాలు జరుగుతున్న సమయంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. కాగా, తమను ప్రలోభపెట్టేందుకు యత్నాలు జరుగుతున్నట్లుగా ≫2

## డైరెక్షన్ ప్రగతిభవన్‌దే

టిఆర్ఎస్ ఆరోపణలు అసత్యం

స్వామీజీలతో డ్రామా ప్లాన్ చేసింది కెసిఆరే

ఎమ్మెల్యేల వ్యవహారమంతా టిఆర్ఎస్ స్టేజ్‌షో

నిప్పులు చెరిగిన బండి సంజయ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్26:** మొయినాబాద్ ఫామ్ హౌజ్ ఘటనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్పందించారు. నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను బిజెపి కొనుగోలు చేసేందుకు ప్రయత్నించిందన్న ఆరోపణలు తిప్పికొట్టారు. ఈ ఘటనకు సంబంధించి కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ అంతా ప్రగతి భవన్ నుంచే జరిగిందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేల వ్యవహారమంతా టిఆర్ఎస్ స్టేజ్ షో అని ఆరోపించారు. ప్రగతి భవన్ సీసీ ఫుటేజ్ బయట పెట్టగలరా? అని ప్రశ్నించారు. స్వామీజీలతో డ్రామా ప్లాన్ చేసింది కెసిఆర్ అని ఆయన ఆరోపించారు. రూ. కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే అట్టర్ ప్లాప్ అయినట్లు ఈ కథ చూస్తే అలా అనిపిస్తోందని, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,టిఆర్ఎస్ నాయకుడి ఫామ్ హౌస్, డబ్బులు, యంత్రాంగం, పోలీసులు అంతా వారేనని బిజెపి లక్ష్మణ్ ఆరోపించారు. కేవలం మునుగోడు ఉప ఎన్నికలో ఓడిపోతున్నామనే ఇదంతా చేస్తున్నారని తప్పుపట్టారు. దేశంలో ఎన్నో ఉప ఎన్నికలు జరిగాయని, ఎక్కడైనా ఒక్క నియోజకవర్గంలో 83 మంది ఎమ్మెల్యేలు మోహరించారా? మంత్రులు, ఎమ్మెల్సీలు నెల రోజుల నుంచి అక్కడే మకాం వేశారని పేర్కొన్నారు. ఎన్ని చేసినా అక్కడ గెలిచే అవకాశం లేదని చెప్పి, ఈ విధంగా కథలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నాలుగైదు రోజుల్లో ఇంకా ఎన్ని కథలు సృష్టిస్తారో చూడాలి,గతంలో కూడా మంచి స్టోరీ చూశామన్నారు.


బుధవారం తెలంగాణభవన్‌లో రాపోలుకు పార్టీకండువా కప్పి టిఆఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి కెటిఆర్

## కారెక్కిన రాపోలు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్26:** రాజ్యసభ మాజీ సభ్యుడు, బిజెపి మాజీ నాయకుడు రాపోలు ఆనంద భాస్కర్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గులాబీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. రాపోలు వెంట పలువురు పద్మశాలీ సంఘం నాయకులు కూడా టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాపోలు ఆనంద భాస్కర్‌ను హృదయపూర్వకంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. రాపోలు సామాజిక స్పృహ కలిగిన విద్యావేత్త అని కొనియాడారు. చేనేత,పవర్‌లూమ్ కార్మికుల కోసం సిఎం కెసిఆర్ పలు పథకాలను అమలు చేస్తున్నారని మంత్రి కెటిఆర్ చెప్పారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న రంగం చేనేత రంగమేనని ఆయన పేర్కొన్నారు. చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశంలో చాలా మంది అద్భుత ప్రతిభ ఉన్న చేనేత కళాకారులు ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో నేతన్నకు చేయూత,చేనేత లక్ష్మీ పేరుతో కార్మికులను ఆదుకుంటున్నామని తెలిపారు. నేతన్నకు భీమాతో కార్మికులకు అండగా ఉంటున్నామని,చేనేత కళాకారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని మంత్రి చెప్పారు. రాజ్యసభ మాజీ సభ్యుడు,బిజెపి మాజీ నాయకులు ≫2

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం



ముగ్గురు దుర్మరణం

ఇద్దరు తెలంగాణ వాసులు.. ఒకరు ఏపి విద్యార్థి

**కడియం, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ముగ్గురు మృతి చెందారు. వారిలో ఒకరు తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన సాయి, వరంగల్‌కు చెందిన పావని, హైదరాబాద్‌వాసి ప్రేమ్‌కుమార్‌రెడ్డిలు ఉన్నారు. అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో మినీ వ్యాను, ట్రక్కు ఢీకొన్న సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మినీ వ్యానులో ఎనిమిది మంది ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో ముగ్గురు మృతి చెందారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం కడియపులంక గ్రామానికి చెందిన నర్సరీ రైతు పాటంశెట్టి శ్రీనివాస్ కుమారుడు సాయి నర్సింహా (23) అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో ఎంఎస్ చదువుతున్నాడు. అమెరికా కాలమాన ప్రకారం మంగళవారం ఉదయం 6గంటల ≫2

## సర్వేలో బిజెపికి మూడో స్థానం

అందుకే రాజగోపాల్‌రెడ్డికి చలిజ్వరం

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

30న షాద్‌నగర్‌కు జోడో యాత్ర: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**మునుగోడు, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను, రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయంచేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాయని, మునుగోడులో జరుగుతున్న ప్రచార సరళిని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మునుగోడు ఉప ఎన్నిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అధికార బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు కొత్త వారు కాదని, గతంలోనే ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించారన్నారు. ఈ రెండు పార్టీలలో గత ఎనిమిది సంవత్సరాల నుండి ఒకరు రాష్ట్రంలో, మరొకరు కేంద్రంలో అధికారంలో ఉన్నారన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేయాలనుకుంటే నిధులు ఇవ్వాలని ఆలోచన చేసి ఉంటే ఇప్పటి వరకు మునుగోడు నిజంగానే బంగారు తెలంగాణలో భాగంగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెంది ఉండేదన్నారు. వారికి ఇక్కడ ప్రజల ఓట్లు అవసరమే తప్ప ప్రజలపై ప్రేమ, అభిమానం ఏ మాత్రం లేవని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఆయా పార్టీలకు లేదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ డిండి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కూర్చుని పూర్తి చేస్తానని చెప్పి ఎనిమిదేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదన్నారు. అదే విధంగా శివన్నగూడ భూనిర్వాసితులకు సరైన ప్యాకేజి ఇవ్వకపోవడం, ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం, మునుగోడులో ప్రభుత్వ జూనియర్ కళాశాల, చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం అందుకు నిదర్శనమన్నారు. తండాలకు ≫2

## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరో షాక్



పిడి ఎత్తివేయాలన్న వినతిని తిరస్కరించిన అడ్వైజరీ బోర్డు

హైకోర్టులో రాజాసింగ్ భార్య పిటిషన్

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** నగరంలోని గోషామహల్ నియోజకవర్గం ఎంఎల్ఎ రాజాసింగ్ (బిజెపి)కు మరోసారి షాక్ తగిలింది, తనపై పోలీసులు నమోదు చేసిన పిడిని రద్దు చేయాలని రాజాసింగ్ చేసిన వినతిని జిఎడి పరిధిలో పిడి కేసులను విచారించే అడ్వైజరీ బోర్డు తిరస్కరించింది. రాజాసింగ్‌పై 101 కేసులుండడం, ఇందులో 18 కేసులు మతపరమైన ఘటనలకు సంబంధించినవవి కావడంతో పిడి నమోదు చేయాల్సి వచ్చిందని, తరచూ మత పరంగా సమస్యలు సృష్టించే వ్యాఖ్యలు చేస్తుండడం వల్లే రాజాసింగ్‌పై ఈ చట్టాన్ని ప్రయోగించామని అడ్వైజరీ బోర్డు పేర్కొంది. అంతకు ముందు అడ్వైజరీ బోర్డు రాజాసింగ్ తరపున వాదన లు వినడంతో పాటు పోలీసుల వాదనలు కూడా విని తన నిర్ణయాన్ని వెల్లడించింది. అడ్వైజరీ బోర్డు నిర్ణయంతో రెండు నెలలుగా చర్లపల్లి జైల్లో వున్న రాజాసింగ్‌కు ఇప్పట్లో ఊరట లభించే అవకాశాలు కనిపించడం లేదు. మరోవైపు రాజాసింగ్ సతీమణి ఉషాభాయి దాఖలు చేసిన కౌంటర్‌పై ఈ నెల 28వలోగా హోం శాఖ ముఖ్య కార్యదర్శితో పాటు సిటీ కొత్వాల్ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయాల్సి వుంది. తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో వుండే గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్‌పై సిటీ పోలీసులు గత ఆగస్టు 25వ తేదీన పిడి నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించడం తెలిసిందే. అంతకు ముందు మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో మునవర్ ఫారుఖీ నిర్వహించిన కార్యక్రమాన్ని అడ్డుకోవాలని రాజా సింగ్ ప్రయత్నించగా పోలీసులు ఆయనను గృహ నిర్బంధంలో వుంచడం విదితమే. హిందు దేవుళ్లను కించ పరిచే వ్యాఖ్యలు చేసిన మునవర్ ఫారుఖీ హైదరాబాద్‌లో తల పెట్టిన కార్యక్రమానికి సర్కారు అనుమతులు ఇవ్వరాదని రాజాసింగ్ కోరగా సర్కారు దీనిని పట్టించుకోలేదు. అయితే ఫారూఖీ నిర్వహించిన కార్యక్రమం వద్ద కొందరు ఆందోళన చేయగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. దీని తరువాత రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయగా ≫2

